పదార్థ రాశికి ప్రమాణం?.. పాస్కల్‌కు సంకేతం?

కొలతలు-ప్రమాణాలు

- భౌతిక శాస్త్ర సూత్రాలను భౌతిక ప్రమాణాలతో తెలుపుతారు. ఉదా: కాలం, ద్రవ్యరాశి, బలం, సాంద్రత మొదలైనవి.
- కాంతిని కొలిచే శాస్త్రాన్ని ఫొటోమెట్రీ (కాంతిమితి) అంటారు.
- కాంతి ఒక శక్తి స్వరూపం.
- స్వయం ప్రకాశకాల నుంచి వెలువడి, మనకు దృశ్యానుభవం కలిగించే శక్తిరూపమైన భౌతికరాశిని కాంతి అంటారు. ఇది స్వయం ప్రకాశమైన వస్తువుల్లో జనించి దాదాపు అన్ని దిశల్లో ప్రయాణిస్తుంది.

భౌతిక ప్రమాణాలు

- ఇవి రెండు రకాలు.
  1. మూల రాశులు 2. ఉత్పన్న రాశులు
- పొడవు, ద్రవ్యరాశి, కాలం అనే మూడింటిని మూల రాశులు అంటారు.
- ఇవి ఒకదానిపై ఒకటి ఆధారపడవు. ఉత్పన్నరాశులు మూలరాశులపై ఆధారపడతాయి.

ఉదా: వేగం, వైశాల్యం, సాంద్రత.

కాలాన్ని కొలవడం

రెండు సంఘటనల మధ్య సమయాన్ని 'కాలం' అంటారు. కాలానికి ప్రమాణం 'సెకన్'.

భౌతిక రాశి	ప్రమాణం	సంకేతం
పొడవు	మీటర్	M
ద్రవ్యరాశి	కిలోగ్రామ్	Kg
కాలం	సెకన్	S
ఉష్ణోగ్రత	కెల్విన్	K
పదార్థ రాశి	మోల్	Mol
విద్యుత్ ప్రవాహం	ఆంపియర్	A
కాంతి తీవ్రత	క్యాండిలా	cd
బలం	న్యూటన్	N
శక్తి	జౌల్	J
పీడనం	పాస్కల్	Pa

మూలకాలు-ప్రత్యేకతలు

- మానవ శరీరంలో అత్యధికంగా ఉండే లోహం 'కాల్షియం'
- గాలిలో అత్యధికంగా ఉండే వాయువు 'నైట్రోజన్'
- అత్యధిక సాంద్రత కలిగి ఉండే లోహం 'ఆస్మియం'
- ప్రకృతిలో లభించే అతి భారతయుతమైన మూలకం 'యురేనియం'
- ప్రకృతిలో లభించే అతి తేలికైన లోహం 'లిథియం'
- ప్రకృతిలో లభించే అతి తేలికైన మూలకం 'హైడ్రోజన్'
- ప్రకృతిలో లభించే అతి కఠినమైన మూలకం 'కార్బన్ డై ఆక్సైడ్'
- అత్యధిక విద్యుత్ వాహకత గల లోహం 'సిల్వర్'
- అత్యధిక కాటినేషన్ సామర్థ్యం గల మూలకం 'కార్బన్'
- భూమి పొరల్లో అత్యధికంగా ఉండే మూలకం 'ఆక్సిజన్'
- భూమి పొరల్లో అత్యధికంగా ఉండే లోహం 'అల్యూమినియం'
- అత్యధిక రేడియోధార్మికత గల లోహం 'రేడియం'
- అత్యల్ప ద్రవీభవన ఉష్ణోగ్రత గల లోహం



'పాదరసం'

ముఖ్యమైన ప్లాస్టిక్‌ల తయారీ విధానాలు

పాలిథిన్: ఇథిలీన్‌ను పాలిమరీకరణం జరిపినప్పుడు పాలిఇథిలీన్ ఏర్పడుతుంది. దీని వ్యాపార నామం పాలిథీన్.

పాలిప్రొఫిలీన్: ప్రొఫిలీన్‌ను పాలిమరీకరణం జరిపినప్పుడు పాలి ప్రొపిలీన్ ఏర్పడుతుంది.

పాలిస్టైరిన్: స్టైరిన్‌ను పాలిమరీకరణం జరిపినప్పుడు పాలిస్టైరిన్ ఏర్పడుతుంది.

పాలివినైల్ క్లోరైడ్: వినైల్ క్లోరైడ్‌ను పాలిమరీకరణం జరిపినప్పుడు పాలివినైల్ క్లోరైట్ ఏర్పడుతుంది.

టెఫ్లాన్: టెట్రాఫ్లోరో ఇథిలీన్‌ను పాలిమరీకరణం జరిపినప్పుడు పాలిటెట్రా ఫ్లోరో ఇథిలీన్ ఏర్పడుతుంది. దీన్ని టెఫ్లాన్ అంటారు.

ఓర్లాన్: వినైల్ సైనైడ్‌ను పాలిమరీకరణం చెందించినప్పుడు ఓర్లాన్ ఏర్పడుతుంది.

టెరిలీన్: డైమిథైల్ టెర్‌థాలేట్‌ను ఇథిలీన్ గ్లైకాల్‌తో సంఘనన పాలిమరీకరణం జరిపినప్పుడు టెరిలీన్ ఏర్పడుతుంది.

నైలాన్ 6, 6: ఎడిపిక్ ఆమ్లాన్ని హెక్సామిథిలీన్ డైఎమైన్‌తో సంఘనన పాలిమరీకరణం జరిపినప్పుడు నైలాన్ 6, 6 ఏర్పడుతుంది.

బెకలైట్: ఫినాల్‌ను ఫార్మాల్డిహైడ్ రెజిన్, యూరియా, ఫార్మాల్డిహైడ్‌లను క్షారం సమక్షంలో సంఘనన పాలిమరీకరణం జరిపినప్పుడు యూరియా ఫార్మాల్డిహైడ్ ఏర్పడుతుంది.

మెలమైన్: మెలమైన్‌ను ఫార్మాల్డిహైడ్‌తో సంఘనన పాలిమరీకరణం జరిపినప్పుడు మెలమైన్ ఫార్మాల్డిహైడ్ రెజిన్ ఏర్పడుతుంది. దీన్ని వంటింటి టేబుల్ వేర్ తయారీలో ఉపయోగిస్తారు.

ప్లాస్టిక్ పేర్లు- ఉపయోగాలు

పాలిథిన్ (అల్ప సాంద్రత) : పాలప్యాకెట్లు, ప్లాస్టిక్ సంచులు తయారీకి ఉపయోగిస్తారు.

పాలిథిన్ (అధిక సాంద్రత): బొమ్మలు, విద్యుత్ బంధకాలు, పాత్రలు

పాలిప్రొఫిలీన్: విద్యుత్, మెడికల్ పరికరాలు, బొమ్మలు, పైపులు, విద్యుత్ బంధకాలు

పాలిస్టైరీన్: దువ్వెనలు, విద్యుత్ బంధకాలు, టీవీ, ఫ్రీజ్‌ల లైనింగ్

పీవీసీ: గ్రామ్‌ఫోన్ రికార్డులు, చేతి సంచులు, విద్యుత్ బంధకాలు

టెఫ్లాన్: అంటుకుపోని వంట పాత్రలపై పూతకు, రసాయన పంపు భాగాలు, గ్యాస్కెట్‌ల తయారీలో ఉపయోగిస్తారు.

ఓర్లాన్: వస్త్రాలు, నీరు అంటని కార్పెట్లు, దుప్పట్ల తయారీ

టెరిలీన్: ముడతలు పడని వస్త్రాలు, మాగ్నటిక్ టేపుల తయారీ

నైలాన్ 6, 6: బ్రష్‌లు, తివాచీలు, దారాలు, హెక్సా మిథిలీన్ ఇంటి సామగ్రి డై ఎమైన్ తయారీ

బెకలైట్: విద్యుత్ స్విచ్‌లు, ప్లగ్‌లు, ఫార్మాల్డిహైడ్, రేడియో, టీవీ క్యాబినెట్‌లు, పెన్నులు, దువ్వెనల తయారీ

యూరియా: గుండీలు, అలంకరణ బొమ్మలు, బాటిల్

ఫార్మాల్డిహైడ్: మూతలు, విద్యుత్ నిరోధకాలు, ప్లైవుడ్ అతికించడానికి

మెలమైన్: పగలని వంటింటి టేబుల్‌వేర్ తయారు చేస్తారు.

రెవల్యూషన్స్

హరిత విప్లవం: వ్యవసాయం, ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం

శ్వేత విప్లవం: పాల ఉత్పత్తిని పెంచడం.

యెల్లో రెవల్యూషన్: నూనె గింజలు, పప్పు ధాన్యాల దిగుబడి పెంచడం

బ్లూ రెవల్యూషన్: చేపల ఉత్పత్తి పెంచడం

రెడ్ రెవల్యూషన్: మాంసం ఉత్పత్తిని పెంచడం

బ్రౌన్ రెవల్యూషన్: మసాలా దినుసుల ఉత్పత్తిని అభివృద్ధిపర్చుటం, తోళ్ల ఉత్పత్తులను పెంచడం

గోల్డెన్ రెవల్యూషన్: పండ్ల ఉత్పత్తి పెంచడం

గ్రే రెవల్యూషన్: ఎరువుల ఉత్పత్తి వృద్ధి చేయడం

సిల్వర్ రెవల్యూషన్: కోడిగుడ్ల ఉత్పత్తిని పెంచడం

పింక్ రెవల్యూషన్: ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల పెంపకం, రొయ్యల ఉత్పత్తిని పెంచడం

- ఈ రెవల్యూషన్స్ అన్నింటిని కలిపి 'రెయిన్‌బో రెవల్యూషన్' అంటారు.

రసాయనాలు- ప్రయోజనాలు

పొటాషియం డైక్రోమేట్: మద్యం తాగిన డ్రైవర్‌ను గుర్తించడం

నిన్‌హైడ్రిన్: కాగితంపై వేలిముద్రలు డెవలపింగ్ కోసం

భారజలం: అణు రియాక్టర్లలో న్యూట్రాన్ల వేగం తగ్గించేందుకు

ఎసిటిలీన్: ఆక్సిజన్‌తో పాటు గ్యాస్ వెల్డింగ్‌లో మంట కోసం

ఇథిలీన్: పచ్చికాయలను పండించడానికి

గ్రాఫైట్: భారీ యంత్రాల్లో మృదుత్వం కోసం కందెనగా వాడటానికి

సల్ఫర్: రబ్బరును వల్కనైజ్ చేసి సాగే గుణాన్ని పెంచడానికి

ఆగ్జాలిక్ ఆమ్లం/నిమ్మరసం: వస్త్రాలపై తుప్పు, సిరా మరకలను తొలగించడానికి

హైపో: దుస్తులపై అధికంగా ఉన్న క్లోరిన్‌ను తొలగించడానికి

సోడియం హైడ్రాక్సైడ్: నూలును మెర్సిరైజ్ చేసి తెల్లగా మార్చేందుకు

సోడియం ఫ్లోరైడ్: దంతాల్లో పింగాణి ఏర్పడేందుకు

ఎసిటిక్ ఎన్‌హైడ్రైడ్: పచ్చళ్లను దీర్ఘకాలం నిల్వ చేసేందుకు

సోడియం బై కార్బోనేట్: ఉదరంలో ఆమ్లత్వం తగ్గించడానికి

పొటాష్ ఆలం: మురుగు నీటిని తేర్చి స్వచ్ఛంగా మార్చడానికి

సబ్బు ద్రావణం: నీటి కాఠిన్యాన్ని గుర్తించడానికి

సోడియం హైపోక్లోరైట్: వస్త్రాలపై కాఫీ మరకలు తొలగించడానికి

పొటాషియం స్టియరేట్: షేవింగ్ సబ్బులో నురగ ఏర్పరచడానికి

హైడ్రోఫ్లోరిక్ ఆమ్లం: గాజుపై అక్షరాలను రాయడానికి

గ్లిజరిన్: సబ్బు తయారీలో పారదర్శకత కోసం

కార్బన్‌డైఆక్సైడ్: మంటలను ఆర్పడానికి

క్లోరోఫారం: మత్తు ఇవ్వడానికి/స్పృహ లేకుండా చేయడానికి

పొటాష్ ఆలం: గాయాలు తగిలినప్పుడు రక్తస్రావాన్ని ఆపేందుకు

క్లోరాల్ హైడ్రేట్: కల్తీ కల్లులో నురగ కోసం

ఫ్రియాన్: రిఫ్రిజిరేటర్లలో శీతలీకరణ కోసం

ఓజోన్: మినరల్ వాటర్ తయారీలో బ్యాక్టీరియాను చంపేందుకు

సోడియం పెంటథాల్: నిజ నిర్ధారణ పరీక్ష కోసం

ద్రవ నైట్రోజన్: పశువుల వీర్యాన్ని నిల్వ చేయడానికి

సిలికాజెల్: మందు సీసాల్లో తేమను గ్రహించేందుకు

పరికరాలు- ఉపయోగాలు

అల్టీమీటర్: విమానాలు వెళ్లే ఎత్తును కొలిచే సాధనం

అమ్మీటర్: విద్యుత్ ప్రవాహ బలాన్ని కొలిచే పరికరం

ఆటోమీటర్: నీటి ఆవిరి రేటు తెలుసుకోవడానికి ఉపయోగించే పరికరం

ఆడియో మీటర్: శబ్ద తీవ్రతను కొలవడానికి

ఎనిమోమీటర్: గాలి వీచే దిక్కును, వేగాన్ని కొలిచే పరికరం

ఓడో మీటర్: మోటారు వాహనాల వేగాన్ని కొలిచే సాధనం

క్రోనోమీటర్: సముద్రంలో నౌక ఏ రేఖాంశం మీద ఉన్నదో కనుగొనేది

క్రెస్కోగ్రాఫ్: మొక్కల పెరుగుదలను కొలిచే పరికరం

గైరోస్కోప్: విశ్వాంతరాల్లో దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే పరికరం

టైడ్‌గేజ్: సముద్ర మట్టాన్ని కొలిచే సాధనం

నెఫోస్కోప్: మేఘాలు, ఇతర ఖగోళ వస్తువుల దూరాన్ని కొలిచే పరికరం

పాథోమీటర్: సముద్రాల లోతును కొలిచే సాధనం

ప్లానీమీటర్: చదునుగా ఉండే ప్రదేశాల ఉపరితల వైశాల్యాన్ని కొలిచే సాధనం

పెరిస్కోప్: జలాంతర్గామిలో ఉన్న నావికులు సముద్ర ఉపరితలంపైనున్న వస్తువులను చూడటానికి ఉపయోగించే పరికరం

పైరోమీటర్: అత్యుష్ణోగ్రతలను కొలిచేది

బారో మీటర్: వాతావరణ పీడనాన్ని కొలిచేది

మాగ్నటో మీటర్: అయస్కాంత క్షేత్రాలను, భ్రమకాలను పోల్చే పరికరం

మానో మీటర్: వాయువుల పీడనాన్ని కొలిచేది

హైగ్రోమీటర్: వాతావరణంలో నీటి ఆవిరిని కొలిచే సాధనం

రెయిన్ గేజ్: ఒక ప్రదేశంలోని వర్షపాతాన్ని కొలిచేది

రాడార్: విమానాల రాకపోకలను పసిగట్టే సాధనం

రేడియో మీటర్: అణుధార్మికతను కొలిచే పరికరం

రిఫ్రాక్టో మీటర్: ఒక పదార్థ వక్రీభవన గుణకాన్ని కనుగొనడంలో వాడే సాధనం

రిక్టర్ స్కేల్: భూకంప తీవ్రతను కొలవడానికి ఉపయోగపడేది

లాక్టో మీటర్: పాల సాంద్రతను కొలిచేది

విస్కా మీటర్: ద్రవాల చిక్కదనం కొలవడానికి

స్ఫిగ్మోమానో మీటర్: రక్తపీడనాన్ని కొలిచే సాధనం

సెక్సంట్: సూర్యుడు, సుదూర ఖగోళ పదార్థాల ఎత్తును కొలిచే పరికరం

స్పీడో మీటర్: విమానాల సరాసరి వేగాన్ని కొలిచేది

స్ట్రోబో స్కోప్: వేగంగా చలించే వస్తువులు ఆగి ఉన్నట్లు చూడటానికి వాడే పరికరం

సిస్మోగ్రాఫ్: భూకంప తీవ్రతను కొలిచే సాధనం

స్పెక్ట్రో: మెదడులోని తరంగాలను రికార్డు చేసే ఎన్‌సెఫలోగ్రాఫ్ పరికరం

శాకరి మీటర్: ఒక ద్రావణంలో చక్కెర అనుపాతాన్ని కనుగొనేది

శాలినో మీటర్: ఉప్పుద్రావణాల సాంద్రతను కనుగొనే సాధనం

హైడ్రోమీటర్: ద్రవాల విశిష్ట సాంద్రతను కొలిచేది

హైడ్రోఫోన్: జల ఉపరితలం కింద శబ్ద వేగాన్ని కొలవడానికి ఉపయోగించే పరికరం

హైడ్రోస్కోప్: నీటి అడుగున ఉండే వస్తువులను స్పష్టంగా చూడటానికి ఉపయోగించే సాధనం.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం

ఫిజిక్స్

విద్య, ఉద్యోగ సమాచారం

పీఎన్‌బీలో 350 పోస్టులు...

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 350
- **పోస్టులు:** స్పెషలిస్ట్ ఆఫీసర్ (క్రెడిట్ ఆఫీసర్, ఇండస్ట్రీ ఆఫీసర్, మేనేజర్-ఐటీ, సీనియర్ మేనేజర్ ఐటీ తదితరాలు)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 24
- **వెబ్‌సైట్:** http://www.pnbindia.in/

సిస్టమ్ మేనేజర్లు...

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** అసిస్టెంట్ సిస్టమ్ మేనేజర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఈ-మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** మార్చి 14
- **వెబ్‌సైట్:** https://nhai.gov.in

పోస్ట్ పేమెంట్స్‌లో...

ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపీపీబీ) ఖాళీగా ఉన్న కింది పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 51
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **చివరితేదీ:** మార్చి 21
- **వెబ్‌సైట్:** https://ippbonline.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, ఇంటర్ మ్యాథ్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

SR.INTER MATHEMATICS (IIB)

MODEL PAPER – 3
(MARCH 2025)
TIME: 3 HOURS Max. MARKS: 75

SECTION A

I. ANSWER THE FOLLWING QUESTIONS (10 X 2 = 20)

1. If length of the tangent from (4,5) to the circle $x^2 + y^2 + 2ky = 0$ is 1 then find k
2. Find the polar of (3, -1) with respect to $2x^2 + 2y^2 = 11$
3. Show that the angle between the circles $x^2 + y^2 = a^2$, $x^2 + y^2 = ax + ay$ is $\frac{3\pi}{4}$
4. If $(\frac{1}{2}, 2)$ is one of extremity of a focal chord of the parabola $y^2 = 8x$, find the coordinates of the extremity
5. If e , e_1 be the eccentricities of a hyperbola and its conjugate hyperbola then $\frac{1}{e^2} + \frac{1}{e_1^2} = 1$
6. Evaluate $\int \frac{1}{(x+3)\sqrt{x+2}}\,dx$
7. Evaluate $\int \frac{x^8}{1+x^{18}}\,dx$
8. Evaluate $\int_0^2 |1-x|dx$
9. Evaluate $\int_0^{\pi/2} sin^4x cos^5x\,dx$
10. Form the differential equation corresponding to y = A cos3x + B sin3x, where A and B are parameters

SECTION B

II . ANSWER ANY FIVE OF THE FOLLWING QUESTIONS (5 X 4 = 20)

11. Find the pole of $x + y + 2 = 0$ with respect to the circle $x^2 + y^2 - 4x + 6y - 12 = 0$
12. Find the radical centre of the circles $x^2 + y^2 + 4x - 7 = 0$, $2x^2 + 2y^2 + 3x + 5y - 9 = 0$, $x^2 + y^2 + y = 0$
13. Find the equation of the ellipse with focus at (1, -1), $e = \frac{2}{3}$ and directrix as $x + y + 2 = 0$
14. Find the equations of tangents to the ellipse $2x^2 + 3y^2 = 11$ at the points whose ordinate is 1
15. Find the centre, foci, eccentricity, equation of directrices , length of latus rectum of the hyperbola $16y^2 - 9x^2 = 144$
16. Evaluate $\int_0^{\pi/4} \log(1 + tanx)\,dx$
17. Solve $(xy^2 + x)\,dx + (yx^2 + y)\,dy = 0$

SECTION C

III . ANSWER ANY FIVE OF THE FOLLWING QUESTIONS (5 X 7 = 35)

18. Find the equation of a circle which passes through (4,1), (6,5) and having the centre on $4x + 3y - 24 = 0$
19. Find the direct common tangents to the circles $x^2 + y^2 + 22x - 4y - 100 = 0$ and $x^2 + y^2 - 22x + 4y + 100 = 0$
20. Show that the equation of the parabola in the standard form is $y^2 = 4ax$.
21. Evaluate $\int \frac{dx}{(1+x)\sqrt{3+2x-x^2}}$
22. Obtain the reduction formula for $I_n = \int tan^n x\,dx$ for an integer, $n \geq 2$ and deduce the value of $\int \tan^6 x\,dx$
23. Show that $\int_0^{\pi/2} \frac{x}{\sin x + \cos x}\,dx = \frac{\pi}{2\sqrt{2}} \log(\sqrt{2}+1)$
24. Solve $(x^2 - y^2)\,dx - xy\,dy = 0$

MOHD FAROOQ ALI KHALID
PGT (Mathematic)
TG Model School &
JR. College Valigonda ,
Yadadri Bhongiri DIST.
9705539495

పార్లమెంటు కమిటీలు

- శాసనాలు రూపొందించటం, విత్త పాలన, పరిపాలనను పర్యవేక్షించడం పార్లమెంటరీ వ్యవస్థలో ముఖ్య విధి.
- ప్రభుత్వ కార్యకలాపాలు, ప్రభుత్వ వ్యయ పరిణామం, నానాటికీ సాంకేతికమవుతున్న పాలనా ప్రక్రియ మొదలగు అంశాలన్నీ పార్లమెంటుకున్న విలువైన కాలంపై ఒత్తిడి తెస్తున్నాయి. అందువల్ల పార్లమెంటు తరపున నిపుణులైన, సమర్థులైన కొంతమంది సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా పరిపాలనపై నిరంతర నియంత్రణ కొనసాగించడం జరుగుతుంది.
- ప్రభుత్వ పాలనపై, ప్రభుత్వ విత్త నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించడానికి ఈ కమిటీలు ఉపయోగపడుతాయి.
- భారత రాజ్యాంగంలో పార్లమెంటు కమిటీలకు సంబంధించి ప్రత్యేక నిబంధనలను ఏర్పరచలేదు. కానీ ప్రకరణ 88, 105లో వీటి పరోక్ష ప్రస్తావన ఉంది.
- స్వాధికారాలను ప్రస్తావించిన ఈ ప్రకరణలో స్వాధికారాలు పార్లమెంటు కమిటీలకు కూడా వర్తిస్తాయని పేర్కొనడం జరిగింది.

లక్షణాలు - నిర్మాణం

- ఈ కమిటీలు సభ చేత ఎన్నుకోబడతాయి లేదా సభాధ్యక్షుల చేత ఎంపిక చేయబడతాయి.
- ప్రతి కమిటీ ఒక చైర్మన్ అధ్యక్షతన పని చేస్తుంది.
- కమిటీ తన నివేదికను స్పీకర్‌కు లేదా చైర్మన్‌కు సమర్పిస్తుంది.
- ప్రతి కమిటీ లోక్‌సభ/రాజ్యసభలచేత సమకూర్చిన కార్యాలయాన్ని వినియోగించుకుంటుంది.
- పార్లమెంటరీ కమిటీ సభ్యత్వం ఆయా పార్టీల సంఖ్యా బలానికి అనుగుణంగా నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఉంటుంది.
- పార్లమెంటు కమిటీల్లోని సభ్యులను ఆయా సభల్లో ఒక తీర్మానం ద్వారా ఎన్నుకోవడంగాని లేదా సభాధ్యక్షుల చేత నియమించబడటం గాని జరుగుతుంది.